



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
సోమవారం 3 మార్చి 2025 8 పేజీలు




# జిల్లాల్లో జోరుగా నకిలీ ఉత్పత్తుల విక్రయాలు..

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని అన్నపూర్ణ చౌరాస్తాలో ఇటీవల ఓ ఉద్యోగి మటన్ ఒక కిలో తీసుకున్నాడు. ఇంటికి వెళ్లి పక్కన ఉండే దుకాణంలో తూకం వేయించగా 900 గ్రాముల మటన్ మాత్రమే ఉంది. కోరుట్ల పట్టణంలో ఒక బీడీ కార్మికురాలు 5 కిలోల ఉల్లిగడ్డలు కొనుగోలు చేసింది.అనుమానంతో ఒక పండ్లు అమ్మే దుకాణంలో తూకం వెయిస్తే నాలుగున్నర కిలోలు మాత్రమే ఉన్నాయి. మెట్ పల్లి పట్టణంలో ఓ రైస్ షాప్ లో కమలాకర్ అనే వ్యక్తి 25 కిలోల బియ్యం సంచి కొనుగోలు చేయగా ఇంటికి తీసుకెళ్లాడు.ఆయన భార్య ఇంటి పక్కన ఉన్న ఓ దుకాణంలో తూకం వేయించగా 24 కిలోలు మాత్రమే ఉన్నాయి. ఎప్పుడు వాడే కాల్గేట్ పేస్టు కు బదులుగా అలాగే అక్షరం తేడాతో ఉన్న కూల్ గేట్ ఇస్తే,డోవ్‌కు బదులుగా డేవ్ ,ఓలే కు బదులుగా ఒకే ఇస్తే తెచ్చుకోవడంతో ఎంతో మంది ఇలా పలు నకిలీ ఉత్పత్తుల విక్రయాలతో మోసపోతున్నారు. 2లో

- తనిఖీలు నామ మాత్రం... మోసాలు నిత్యకృత్యం
- ముద్రలు, ధ్రువపత్రాలపై అనుమానాలు
- అనుమానం వస్తే నిలదీయాలంటున్న వినియోగదారుల సంఘాలు

# ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

- నేటి నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ
- మాక్ కౌంటింగ్ నిర్వహించిన అధికారులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ స్థానాల ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎన్నికల యంత్రాంగం ఏర్పాట్లు పూర్తిచేసింది. ఈ నెల 3న నగరంలోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ఉదయం 8 గంటల నుండి కౌంటింగ్ మొదలు కానుండగా, దీనికోసం మొత్తం 35 టేబుళ్లు వినియోగించనున్నారు. ఇందులో 21 పట్టభద్రుల ఓట్ల కోసం, 14 టేబుళ్లు ఉపాధ్యాయుల ఓట్లు కోసం ఏర్పాటు చేశారు. ఒక్కో టేబుల్ వద్ద నలుగురు సిబ్బంది విధులు నిర్వర్తించనుండగా, ఇందులో ఒక మైక్రో అబ్జర్వర్, ఒక సూపర్‌వైజర్, ఇద్దరు లెక్కింపు అసిస్టెంట్లు ఉన్నారు. వీరందరికీ శనివారం (మిగతా 2లో)









## పెద్దకర్మ



కీ॥శే॥ చెన్నమల్లు లక్ష్మి

స్వస్తిశ్రీ క్రోధినామ సం॥ర మాఘ బ॥ అష్టమి
తేది 21-02-2025 శుక్రవారం రోజున
నా భార్య **చెన్నమల్లు లక్ష్మి** గారు
స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతించుచున్నాము.
తేది 03-03-2025 సోమవారం ఉ॥ 11-30 ని॥లకు

**పెద్దకర్మ జరుపబడును**

కావున తామెల్లరు విచ్చేసి నాభార్య ఆత్మకు శాంతి చేకూర్చగలరని నాయొక్కమనవి.

ఇట్లు
భర్త : చెన్నమల్లు మల్లయ్య
కుమారుడు-కోడలు : చెన్నమల్లు శోభ-(కీ॥శే॥ శ్రీనివాస్)
కూతుళ్ళు-అల్లుళ్లు : పల్లెనిర్మల-(కీ॥శే॥ సత్యనారాయణ)
బోనాల వినోద-నర్సయ్య
బోనాల విజయ-కనకయ్య
భైరెడ్డి రమ-రవి,
జవ్వాజి హేమలత-ఆంజనేయులు
మరియు మనుమలు, మనుమరాళ్ళు

: కార్యస్థలం :
మా స్వగృహము, గాంధీనగర్,
రాజీవ్ గృహకల్ప చింతకుంట.
కరీంనగర్.

# జిల్లాలో జోరుగా

# నకిలీ ఉత్పత్తుల విక్రయాలు..

**సూర్య జగిత్యాల**

జిల్లాలో పలు పట్టణాల్లో, మండలాల్లో,గ్రామాల్లో వ్యాపారులు ఇలామోసం చేస్తున్న మచ్చుకు ఉదాహరణలు మాత్రమే. జగిత్యాల జిల్లాలో పట్టణాలు,గ్రామీణ ప్రాంతాల్లో తూకాల మోసాలు నానాటికి పెరిగిపోతున్నాయి. కూరగాయలు, మటన్ ,చికెన్, ఫిష్, బేకరీలు, కిరాణా దుకాణాలు,ెపెట్రోల్ బంకులు,రైస్ డిపోలు, గృహావసర వస్తువులు,షాపింగ్ మాల్స్, తదితర వాటిల్లో నిత్యం పలు చోట్లలో వినియోగదారులు మోసాలకు గురవుతున్నారు. వీటి నియంత్రణకు ప్రత్యేక యంత్రాంగం ఉన్నా నామమాత్రం తనిఖీలతో సరిపెడుతున్నారు. మామూళ్ల వలలో పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## ముద్రలు,ధ్రువపత్రాలు లేవు

గతంలో తూనికల కొలతల శాఖ అధికారులు పలు వ్యాపార సంస్థల సముదాయాల్లో ,కిరాణా దుకాణాల్లో,పెట్రోల్ బంకుల్లో,మటన్,చికెన్ షాపుల్లో,అంగట్లో పలు చోట్ల నెలకు ఒక సారి తనిఖీ చేసే వారు. తూకంలో మోసాలు ఎలా గుర్తించాలో వినియోగదారులకు, వినియోగదారుల సంఘాల సమన్వయం తో ప్రజలకు అవగాహన కల్పించేవారు. ప్రస్తుతం అలాంటి వేవీ కనిపించడం లేదు. పాత తూనికబాట్లను రెండేళ్ల కోసారి మార్పించు కోవాల్సి ఉండేది.అధికారులు పరిశీలించి అరిగిన వాటిల్లో సీసం కరుగబోసి సరైన తూకం ఉండేలా చేసే వారు.వాటిపై తూకం బరువు,వివరాలతో ముద్రలు వేసే వారు. ఎలక్ట్రానిక్ కాంటాలను ఏడాదికోసారి సరి చేసుకొని ముద్రలు వేయించు కొని ధ్రువపత్రాలు పొందాల్సి ఉంది.కొన్నేళ్లుగా పూర్తిస్థాయిలో అమలుకావడం లేదు.

## నకిలీ ఉత్పత్తుల అమ్మకాలు

నిత్యావసర వస్తువులు, మెడిసిన్, దుస్తులు, ప్రతి ఒక్కటీ నకిలీ ఉత్పత్తుల అమ్మకాలు జరుగుతున్నాయి. అసలీ,నకిలీ తెలియక వినియోగదారులు మోసపోతున్నారు.చాలా మంది కాల్గెట్ టూత్ పేస్టు వాడుతుంటారు. అక్షరం తేడాతో అచ్చం అదే ప్యాకింగ్ తో కూల్ గేట్ అమ్ముతున్నార్ను. అలాగే నోవా వ్యాస్ లేన్ కు బదులుగా నోమా ,డవ్ సబ్బు లాగే ఉన్న దేవ్,లేస్ కు లెగ్స్,ఆడిదాస్ కు అబిబాస్, స్కెచర్స్ కు స్కెచెస్ ,టైడ్ కు టైల్స్, బిస్లేరి కి బిస్లే ఇలా అచ్చుగుద్దినట్లుగాఉండే నకిలీ వస్తువులు అమ్మేస్తున్నారు. వాణిజ్య శాఖ, తూనికల కొలతల ,.ఆహార భద్రతా అధికారుల తనిఖీలు లేక పోవడంతో నకిలీ ఉత్పత్తుల విక్రయాలకు అడ్డు,అదుపు లేకుండా పోయింది.

## జాగ్రత్తలు తప్పనిసరి

మార్కెట్ లో కూరగాయలు కొనెప్పుడు నిశితంగా గమనించాలి.అనుమానం వస్తే మరోచోట తూకం వేయించి తక్కువ వస్తే ఆ వ్యాపారిని నిలదీయాలి. మటన్, చికెన్, కిరాణా సరుకులు కొంటే తిరిగి తూకం వేయడానికి ఆ ప్రక్కనే ఉన్న మరో తూకం యంత్రంలో సరిచూసుకోవాలి. ప్రతి ప్యాకింగ్ వస్తువుపై గడువు తేదీ, చిరునామా, వెల, సూచించే చోట స్టిక్కర్లను అతికించి మరో ధరతో స్టిక్కర్ అతికించి ఉంటే విక్రయిదారుడిని ప్రశ్నించాలి. పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ తక్కువ పోసినారని అనుమానం వస్తే వెంటనె స్థానిక తహశీల్దార్ కు ,లేదా పౌర సరఫరా అధికారులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయాలి.తూనికల కొలతల శాఖల అధికారులు,ఫుడ్ సేఫ్టీ అధికారులు, కనీసం మూడు మాసాల కొకసారైన అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి వినియోగదారులను చైతన్యము చేయాలని వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు ప్రభుత్వంను కోరుతున్నారు.

## ప్రజలు చైతన్యవంతులు కావాలి

**- హరి ఆశోక్ కుమార్, జిల్లా అధ్యక్షుడు,ప్రజా భాందవి వినియోగదారుల సంఘం,జగిత్యాల జిల్లా.**



వినియోగదారులు తమ హక్కుల పట్ల చైతన్యం కలిగి ఉండాలి. చట్టాల్లో వస్తున్న మార్పులు గమనించాలి.ఆధునిక సాంకేతికతో మోసాలు ఎక్కువయ్యాయి. మోసాలకు గురయిన వారు వినియోగదారుల కోర్టును ఆశ్రయించి న్యాయం పొందవచ్చు. అన్యాయం, మోసాలకు గురైనప్పుడు తప్పకుండా ప్రశ్నిస్తుంటేనే మరోసారి ఎవరినీ మోసం అన్యాయం చేయకుండా ఉంటారని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కలెక్టరేట్ ఆడిటోరియంలో సంబంధిత అధికారులు శిక్షణ ఇచ్చారు. లెక్కింపు కోసం మొత్తం 800 మంది సిబ్బందిని వినియోగించనున్నారు. ఇందులో 20 శాతం రిజర్వ్ సిబ్బందిని నియమించారు.అత్యంత పటిష్టమైన భద్రత నడుమ లెక్కింపు చేపట్టనుండగా, ప్రతి టేబుల్ వద్ద సీసీ కెమెరాల పర్యవేక్షణ నిరంతరాయంగా కొనసాగనున్నది. సోమవారం ఉదయం 8 గంటల నుంచి లెక్కింపు ప్రారంభం కానుండగా, పూర్తయ్యే సరికి సుదీర్ఘ సమయం తీసుకోనున్న నేపథ్యంలో మూడు షిఫ్టుల్లో లెక్కింపు సిబ్బంది విధులు నిర్వహించేలా ఎన్నికల అధికారులు చర్యలు చేపడుతున్నారు.

## మాక్ కౌంటింగ్ పూర్తి

సోమవారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఆదివారం మాక్ కౌంటింగ్



ను ఎన్నికల అధికారులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఓట్ల లెక్కింపులో పాల్గొనబోయే సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించేందుకు ఈ మాక్ కౌంటింగ్ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ మాక్ కౌంటింగ్ ద్వారా ఎటువంటి పొరపాట్లకు, తప్పిదాలకు, ఆస్కారం లేకుండా కౌంటింగ్ సజావుగా సాగుతుందని అన్నారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలకు చోటు లేకుండా ఎన్నికల విధులను సమన్వయంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. శిక్షణలో ఇచ్చిన ఆదేశాలను, సూచనలను కచ్చితంగా పాటించాలని అన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎన్నికల నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను విధిగా పాటించాలని ఆదేశించారు.ఈ మాక్ కౌంటింగ్ లో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ కౌంటింగ్ సూపర్వైజర్లు, సిబ్బందికి ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు విధానాన్ని, నిబంధనలు, మార్గదర్శకాలను వివరించారు.లెక్కింపు కేంద్రం ఆవరణలో మీడియా సెల్ ను ఏర్పాటు చేశారు.ఈ మాక్ కౌంటింగ్లో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డిఓ మహేశ్వర్, మైక్రో అబ్జర్వర్లు, సూపర్వైజర్లు, లెక్కింపు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యమ స్ఫూర్తి ప్రదాత లకు నివాళులు

**సూర్య కోరుట్ల రూరల్**

మాదిగ అమరవీరులకు కల్లూరు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు ఈ సందర్భంగా టిఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలోరాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి అంజయ్య, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో గత ముప్పై సంవత్సరాల నుండి అలుపెరుగని పోరాటం చేస్తూ పలు సందర్భంలో అసువులు బాసిన మాదిగ బిడ్డలు పొన్నాల సురేందర్, మాదిగ, సిరా నాగేశ్వరరావు, మీరా సాహెబ్, మాదిగ నడిమిండ్ల దామోదర్, మాదిగ ములుగు మహేష్, మాదిగ దర్శనాల భారతి మాదిగ పెద్దాడ ప్రకాష్ రావు మాదిగ గింజరపు ప్రభాకర్ మాదిగ సోదరులు తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా ఉద్యమానికి సమితులుగా వారి ప్రాణ త్యాగంతోనే నేడు ఈ యొక్క వర్గీకరణ అంశం తుది దశకు చేరుతుందని అలాంటి మహాయోధులకు నివాళులర్పించడం మన మాదిగ సోదరుల కనీస ధర్మం అని తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన తడుపుల అంజయ్య, తెలియజేశారు నిన్న సాయంత్రం. కల్లూరు గ్రామంలో అంబేద్కర్ చావడి దగ్గర. అమరవీరులకు ఘనంగా నివాళులర్పించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో అజయ్, మహాతేజ, గంగాధర్, మోహన్, శేఖర్, వజిత్, జబ్బర్, సత్తన్న, రాజేష్, వన్నెల గణేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి, కమాన్పుర్ మండలాల్లో దివంగత శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు 88 వ జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. రామగిరి మండలం లో తోట చంద్రయ్య, మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి, బర్ల శ్రీనివాస్, కొలిపాక సారయ్య, మాజీ సర్పంచ్ దేవ రామస్వామి, మాజీ ఉపసర్పంచులు ముచ్చకుర్తి శ్రీనివాస్, వేము కనకయ్య, నాయకులు వీరబోయిన రాజమౌళీగౌడ్, వేముల వెంకటే శ్వర్లు, నాంసాని సందీప్ యాదవ్, తాటి రవీందర్ గౌడ్, నాళెం రవి గౌడ్, కన్నూరి సంపత్, షేక్ షరీఫ్ మేస్త్రి, బూడిది రాజేందర్, గొట్టేముక్కుల మల్లేష్, పి తిరుపతి యాదవ్, ఒడితల శ్రీనివాస్, రేండ్ల బాలయ్య, కలగూర ఓదెలు, అరెల్లి కొమురయ్య, మోత్కూరి అవినాష్ గౌడ్, మారుపాక సంతోష్, కల్వల శంకర్, రంగం శోభ, ముత్తే చంద్రమౌళి, దాసరి శివ, ఇల్లందుల కరుణాకర్, ఇల్లందుల సంజీవ్, అనవేని రాయమల్లు, బొంతల రవి, బొంతల సదానందం, రేగళ్ల రాజేశం, చొప్పరి సంజీవ్, ఊదరి రవీందర్, దుర్గి కొమురయ్య, ఇల్లందుల సతీష్, పిడుగు గట్టయ్య, నేదురు సురేష్, కంచు రమేష్, బరుపటి కొమురయ్య, ఎస్కే కాజా పాషా, గర్రెపల్లి ప్రశాంత్, దాసరి వాసు గౌడ్, బొంతల చిన్న రవి, పోతారవేణి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు. కమాన్ పూర్ మండలం లో వైనాల రాజు, కోలేటి మారుతి, ఇనగంటి భాస్కర్ రావు, మల్యాల తిరుపతి, సయ్యద్ సయీద్ అన్వర్, ఇనగంటి భాస్కర్ రావు, పిల్లి చంద్ర శేఖర్, పాల్గొన్నారు.

# గ్రామీణ యువత ఉపాధి అవకాశాలు వినియోగించుకోవాలి

**సూర్య,రాయికల్**



.గ్రామీణ యువత ఉపాధి అవకాశాలు వినియోగించుకోవాలని మాజీ సర్పంచ్ డా. తురగ రాజారెడ్డి అన్నారు.రాయికల్ పట్టణం లోని ప్రగతి ఉన్నత పాఠశాలలో ఆదివారం హైదరాబాద్ కు ఎమ్మె ఎన్సి కంపెనీ, ఏనుగు దయానంద రెడ్డి (వసంత టూల్స్ క్రాఫ్ట్ కంపెనీ) ఆధ్వర్యంలో నిరుద్యోగ మహిళలకు మెగా జాబ్ మేళా నిర్వహించారు. పలు గ్రామాల నుంచి సుమారు 50 మంది మహిళ అభ్యర్థులు పాల్గొనగా ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేశారు. ఎంపికైన వారికి వేతనంతో పాటు ఉచిత వసతి రవాణా ఉంటుందని ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు యువంగ్ చెయిన్ (నిక్), వీరా ప్రతినిధులు ,ముఖ్య అతిథి మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, నిర్వాహకులు ,తుమ్మల సదాశివరెడ్డి,పాఠశాల కరస్పాండెంట్ బాలే శేఖర్,నాయకులు గండ్ర అచ్యుతరావు,తోపారపు రవి, వీరబత్తిని శంకర్, ఎలిగేటి రామకృష్ణ, బాలే నిఖిల్ , తదితరులు ఉన్నారు

# అధ్యాపకురాలి పోస్ట్ భర్తీ కోసం దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల వ్యవసాయ(అగ్రికల్చర్) సంబంధిత కళాశాల కోరుట్ల, అల్లమ్మయ్య గుట్టలో, ప్లాంట్ పాతోలజీ, అగ్రి కల్చర్ ఎక్స్టెన్షన్ ఎడ్యుకేషన్, అనిమల్ హస్బెండ్రి సబ్జెక్టులు బోధిం చుటకు అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల అసోసి యేట్ డీన్ డా.జి.సుబ్బిరెడ్డి ఆదివ్వారమ్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో మాస్టర్ డిగ్రీ అనుభవం కలిగి ఉండాలని తెలిపారు. అర్హులైనవారిని డెమో ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని, అర్హత, ఆసక్తి గల మహిళా అభ్యర్థులు మార్చి 4వ తేదీన ఉదయం 10 గంటలకు నేరుగా కళాశాలకు వచ్చి డెమోకు హాజరు కావలసిందిగా తెలిపారు. వివరాలకు సెల్ నెంబర్: 9959247652ను సంప్రదించగలరు.

# సిద్ధి వినాయక మున్నూరు కాపు సంఘం అధ్యక్షునిగా యాదగిరి

**సూర్య, కోరుట్ల టౌన్**

శ్రీ సిద్ధి వినాయక మున్నూరు కాపు సంఘం సమావేశం పట్టణంలోని సంఘ భవనంలో ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. శాశ్వత గౌరవ అధ్యక్షునిగా పాయికారి రవీందర్, అధ్యక్షునిగా అన్నం యాదగిరి, ఉపాధ్యక్షులుగా టేకుల నరేష్ , చింతామణి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా తక్కురి భాస్కర్, సహాయ కార్యదర్శిగా కుంకలగుంట ప్రభాకర్, కోశాధికారిగా దావేరి పురుషోత్తంలను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా సోవినవేని రాములు, సంగెపు శ్రీనివాస్, కూర దేవేందర్ ,పాము సాయిలు, గోనెల రాజశేఖర్, గండ్ర మహీదర్, గందె వినోద్,గండ్ర మల్లేశం. నియమించడం జరిగింది.గౌరవ సలహాదారులుగా పుప్పాల ప్రభాకర్, తుంగూరి లక్ష్మీనారాయణలను నియమించారు.



## రాజ్యాంగానికి విరుద్ధంగా ఎస్సీ వర్గీకరణ..!

### - మాలలు ప్రత్యక్ష యుద్ధానికి సిద్ధం కావాలి - మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం

**సూర్య, గంభీరావుపేట**




మాలలు ప్రత్యక్ష యుద్ధానికి సిద్ధం కావాలని, మాలలను అణిచివేసే కుట్రలు జరుగుతున్నాయని జై తెలంగాణ మాల మహానాడు సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం పేర్కొన్నారు. ఆదివారం రోజున మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మందకృష్ణ మాదిగ మాదిగ మాల ఉపకులాల మధ్య చిచ్చు పెడుతున్నాడని షమీం అక్తర్ రిపోర్టు ఎందుకు బయట పెట్టడం లేదని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత ప్రయత్నాలను అడ్డుకోవడానికి మాలలంతా సిద్ధంగా ఉండాలని ప్రతి ఒక్కరూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మన హక్కులు సాధించేంత వరకు పోరాటం చేద్దామని రాజ్యాంగ విరుద్ధంగా ఎస్సీ వర్గీకరణ జరిగిందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాలలని అణచివేసే కుట్రలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం ఎస్సీ రిజర్వేషన్‌లా శాతాన్ని 20%కి పెంచాలని డిమాండ్ చేశారు. ఈ మనువాదుల కుట్రలను ఎదుర్కోవడానికి మాలలు ప్రత్యక్ష మిలిటెంట్ తరహా ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని దోసల చంద్రం పిలుపునిచ్చారు.

## యువకులకు డప్పులు అందచేసిన తూడి లచ్చన్న

**సూర్య, బోయినపల్లి**



మండలంలోని అనంతపల్లి గ్రామంలో తూడి లచ్చన్న యువసేన ఆధ్వర్యంలో డప్పు కళాకారులైనా సుమారు 25 మంది యువకులకు డప్పులను తూడి లచ్చన్న అందచేశారు. ఈ కార్యక్రమంలో తూడి లచ్చన్న ఆయన యువసేన, గ్రామ ప్రజలు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, అనంతపల్లి గ్రామ కో -ఆర్డినేటర్స్ గయిశెట్టి ప్రశాంత్, జాగిరి రమేష్, నాయిని రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో తూడి లచ్చన్నను ఘనంగా సత్కరించారు. గ్రామస్తులు ధన్యవాదములు తెలుపగా ఇది ఈ గ్రామానికి చేసినది చిన్న పని మాత్రమే భవిష్యత్లో చాలా చాలా ముఖ్యమైన పనులు చేసేవి ఉన్నాయని నా యొక్క సహాయం ఎల్ల వేళల ఉంటదని సమావేశం సందర్భంగా మాట ఇచ్చి తనయొక్క పెద్ద మనసును చాటుకున్నారు.

## ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శ్రీపాదరావు జీవితాన్నీ అధ్యయనం చేసి వారి ఆశయాలను కొనసాగించడానికి మనమంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో గుడెపు సారంగపాణి, కనుమల్ల సంపత్, కనుమల్ల రామకృష్ణ, మీస రాజయ్య, పెద్ది శివకుమార్, అస్గర్ పాషా, రెడ్డి సారంగం, తాడం దిలీప్, గొడిశాల పరమేష్, గోలి కిరణ్, గంగారాం మహేష్, బొమ్మ శ్రీనివాస్, గైకోటి రాజు, గుండారపు సాయికుమార్, బోగం పృథ్వీరాజ్, గొడుగు మానస, విష్ణు, రాజు తధితరులు పాల్గొన్నారు.

## వాకర్లను వదలని మూడనమ్మకం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ రాణి రుద్రమ దేవి స్టేడియం లో వాకింగ్ ట్రాక్ మీద పేపర్ ప్లేట్‌లో నిమ్మకాయలు, కోడిగుడ్లు, అన్నం ముద్దలు శనివారం రాత్రి ఉంచారు. గ్రామాలలో ఎవరైనా చనిపోతే వీటిని దిష్టి తీసి మూడు బజార్ ల వద్ద ఉంచుతారు. స్టేడియంలో కూడా మూడు దారులు కలిసే రాణి రుద్రమ దేవి విగ్రహం వద్ద దీనిని ఉంచారు. స్టేడియంలో ఆదివారం ఉదయం వాకింగ్, రన్నింగ్ చేసే వారు వాటిని తప్పించుకుంటూ, ఇక్కడ కూడా మూఢనమ్మకాలు వదలడం లేదని చర్చించుకున్నారు.

## గాలిపల్లి రెడ్డి సంఘానికి వైకుంఠ రథం వితరణ

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని గాలిపల్లి రెడ్డి సంఘానికి రెడ్డి గాలిపల్లి వెల్ఫేర్ అసోసియేషన్ వారు వైకుంఠ రథంను వితరణ గా ఆదివారం అందజేశారు. అనంతరం ఈ సందర్భం గా రెడ్డి సంఘం అధ్యక్షులు సింగిరెడ్డి కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రెడ్డి సంఘం లో బెస్ట్ అచివ్మెంట్ సాధించిన ముస్కు రమణా రెడ్డి తో పాటు 10 మంది యువకులను సన్మానించారు. రెడ్డి వేల్ఫేర్ అసోసియేషన్ మున్ముందు సమాజ సేవకై కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిపి సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి, ప్యాక్స్ మాజీ చైర్మన్ లు మాజీ పుల్లుగారి చంద్రా రెడ్డి, మాధవ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు మనోహర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, మధూకర్ రెడ్డి జలంధర్ రెడ్డితో పాటు దాధాపుగా 100 మంది పైగా సభ్యులు పాల్గొన్నారు.

## పద్మశాలి మహా సభలను విజయవంతం చేయాలి

**సూర్య, హుజురాబాద్**



ఈనెల 9వ తేదిన హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే పద్మశాలి మహాసభను విజయవంతం చేయాలని పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సబ్బని రాజేంద్రము అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని పద్మశాలి భవనంలో మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి మహాసభలకు ఇంటికొక్కరు హాజరు కావాలని, సభలను విజయవంతం చేయడం ద్వారా పద్మశాలి ఐక్యతను చాటాలని అన్నారు. పద్మశాలీల హక్కులను సాధించుకోవాలని, చట్ట ప్రకారం పద్మశాలిల వాటా పొందడానికి ఐక్య పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ నాయకులు వొడ్నాల రామకృష్ణ, తౌటం సంపత్, గంజి జయవర్ధన్, సబ్బని శివాజీ, మంచికట్ల వెంకట్రాజం, దాసరి రమేష్, ఆడెపు సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మనపల్లిలో రోడ్డు ప్రమాదం

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలో కరీంనగర్-వరంగల్ రాష్ట్ర రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదం పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. రెండు కార్లు ఢీకొన్న సంఘటనలో అందులో ప్రయాణిస్తున్న వ్యక్తులకు స్వల్ప గాయాలు కాగా కార్లు తీవ్రంగా ధ్వంసం అయ్యాయి. అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ఎలాంటి ప్రాణాపాయం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

## అన్నపూర్ణ ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షునిగా రేండ్ల గంగరాజు

**సూర్య, బోయినపల్లి**



మండలములోని తడగొండ గ్రామ అన్నపూర్ణ ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షునిగా రేండ్ల గంగరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు ట్రాక్టర్ యూనియన్ అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. ఉపాధ్యక్షుడిగా చేపూరి లచ్చయ్య, విలాసాగర్ వెంకటేష్, గోగురి తిరుపతిరెడ్డి, క్యాషియర్ చేపూరి మహేష్, ప్రధాన కార్యదర్శి బుర్ర రాజు, సంయుక్త కార్యదర్శి గోదల మనోహర్‌లను నూతన కార్యవర్గంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని మున్నూరు కాపు సేవా సంఘం అధ్యక్షులు బుర్ర రాజు శాలువాతో సన్మానించారు.

## కాంగ్రెస్ నాయకుణ్ణి పరమార్శించిన ప్రభుత్వ విప్

**సూర్య - కథలాపూర్**



మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఏనుగు గంగారెడ్డిని ఆదివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయనను పరామర్శించి సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనతో రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మ్యాదరవేణి రాజు, హఫీజ్ ఉన్నారు.

## అపోలో ఆస్పత్రి ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రంలో ఆదివారం మెగా ఉచిత వైద్య శిబిరంను మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి ప్రారంభించారు. డాక్టర్ బి ఎన్ రావు ఫౌండేషన్, మాజీ జెడ్పీటీసీ నాగం భూమయ్య ఆద్వర్యంలో అపోలో రీచ్ హాస్పిటల్ కరీంనగర్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో 300 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. షుగర్, బిపి, ఈ సి జీ,2డి ఇకో వంటి రోగులకు పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా గుండె వైద్య నిపుణులు కృష్ణ చైతన్య, నరాల వైద్య నిపుణులు హరి కృష్ణ, మూత్ర పిండ సంబంధ నిపుణులు సురేష్ గౌడ్ లు ఈ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు వర్దినేని నాగేశ్వర రావు, మాజీ ఎంపిపి నాంపల్లి లింబాద్రి, మాజీ సర్పంచు గుండారపు గంగాధర్, కో - ఆప్షన్ సభ్యుడు ఎండి రఫీ, బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కల్లెడ శంకర్, బొంగు నారాయణ గౌడ్, రిక్కల సంజీవ రెడ్డి, వంగరి రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# పెన్షనర్లకు ప్రయోజన ఉత్తర్వుల సమాచారం

**సూర్య జగిత్యాల టౌన్**

పెన్షనర్ల ప్రయోజనాల కోసం ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల వివరాలను పెన్షనర్ల సందేహాలు నివృత్తి కి తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు. రూల్ 50(12)(బి)(I) & జీ.ఓ.ఎమ్మెస్.నెంబర్.335 ప్రకారం రిటైరైన ప్రభుత్వ ఉద్యోగి చట్టప్రకారం పెళ్ళి చేసుకుంటే ఆ మహిళ కూడా ఫ్యామిలీ పెన్షన్ కు అర్హురాలే రూల్ 50(10)(బి)(సి) & జీ.ఓ.ఎమ్మెస్.నెంబర్.245 ప్రకారం ఒకవ్యక్తి రెండు ఫ్యామిలీ పెన్షన్లు పొందు సందర్భంలో రెండిటి మొత్తం రూ.27,830కు పరిమితం చేయబడును. లిరూల్ 50(12)(b)బి) నోట్ 2(III) & జీ.ఓ.ఎమ్మెస్.నెంబర్.236 ప్రకారం రిటర్మెంట్ తదుపరి కలిగిన సంతానం కూడా ఫ్యామిలీ పెన్షన్ కు అర్హత కలిగి ఉంటారు. సర్క్యులర్ మెమో.నెంబర్ 4027/బి/26/పెన్షన్ - I/87 ఫైనాన్స్ ప్రకారం మొదటి భార్య బ్రతికి ఉండగా ప్రభుత్వ అనుమతి లేకుండా మరో పెళ్ళి చేసుకుంటే, రెండవ భార్య కుటుంబ పెన్షనుకు అర్హురాలు కాదు. జీ.ఓ.ఎమ్మెస్.నెంబర్ 20 ప్రకారం విడాకులు పొందినప్పటికీ,విడిగా ఉంటున్నప్పటికీ భార్య, పిల్లలు కుటుంబ పెన్షన్ లో వాటకు అర్హులే. ప్రభుత్వోద్యోగుల కుటుంబ పెన్షన్ నిబంధనలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 2019 నవంబర్ 25న తెచ్చిన జీవో 152 ని ఇటీవల హైకోర్టు రద్దు చేసింది. ఈ జీవోను రాజ్యాంగ విరుద్ధంగా తేల్చింది. చట్టం ద్వారా తెచ్చిన నిబంధనలను కార్య నిర్వాహక





ఉత్తర్వులు భర్తీ చేయజాలవని హైకోర్టు స్పష్టం చేసింది. 1980లో ఏపీ రివైజ్డ్ పెన్షన్ రూల్స్ చట్టబద్ధమై నవని, ఇందులో వితంతు, విడాకులు తీసుకున్న కుమార్తెలు పెన్షన్ పొందే విషయంలో ఎలాంటి షరతులు విధించ లేదని తెలిపింది. ఈ నిబంధనలను కార్య నిర్వా హక ఉత్తర్వుల ద్వారా మార్చ డానికి వీల్లేదని పేర్కొంది. పదవీ విరమణ తరు వాత ప్రభుత్వ ఉద్యోగి మరణిస్తే ఆ ఉద్యోగి వితంతు కుమార్తె, విడాకులు తీసుకున్న కుమార్తె కుటుంబ పెన్షన్ పొందేందుకు అనర్హులుగా చేయడం సరికాదంది. వారు కూడా కుటుంబ పెన్షన్ పొందేందుకు అర్హులని తేల్చి చెప్పింది.పెన్షన్ పొందడం జీవనోపాధి హక్కుతో పాటు జీవించే హక్కులో భాగమని సుప్రీంకోర్టు పలు సందర్భాల్లో చెప్పిందని హైకోర్టు గుర్తు చేసిందని హరి ఆశోక్ కుమార్ పెన్షనర్ల సమాచారం కోసం తెలిపారు.

# దేశ భద్రత కోసం సమతా సైనికులు ముందుండాలి

## - కాయితి శంకర్ డి ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షుడు

**సూర్య జగిత్యాల**

సమాజహితం, దేశ భద్రత కోసం సమతా సైనిక్ ధళ్ సైనికులు ముందుండాలని సమతా సైనిక్ ధళ్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్ పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం సమతా సైనిక్ ధళ్ శిక్షణ తరగతుల కరపత్రం జిల్లా కమిటీ సభ్యులు, మాల మహానాడు నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కాయితి శంకర్ మాట్లాడుతూ జాతి,మత, కుల బేధాలు లేకుండా సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల ప్రజలను అన్నగారిన ప్రజల హక్కులకోసం వారిని చైతన్యం పరిచేసేందుకు, రాజ్యాంగ



పరిరక్షణ కోసం సమతా సైనిక్ ధళ్ దేశవ్యాప్తంగా అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక సంస్థ అని అన్నారు. యువకులు మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కల్పిస్తూ వారిలో దేశభక్తిని పెంపొదిస్తూ భావిభారత పౌరులుగా తయారు చేయడమే తమ లక్ష్యమన్నారు. ఈ నెల 8,9 తేదీలలో కోరుట్ల పట్టణంలోని రారాజు ఫంక్షన్ హాలులో జరిగే శిక్షణ శిబిరంలో యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు రాష్ట్ర నాయకులు మద్దెల నారాయణ హాజరై సమతా సైనిక దళ్ ఉద్దేశాలు సేవలను వివరిస్తూ రాష్ట్రం లో మాలలకు జరుగుతున్న అన్యాయాల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ ధళ్ ప్రధాన కార్యదర్శి మెట్టు దాస్, మాల మహా నాడు జిల్లా అధ్యక్షుడు మ్యాదరి శ్రీహరి,డిఎస్ ఎస్ నాయకులు తక్కల దేవయ్య, మద్దెల ఆనంద్, శేఖర్, పల్లె రవి, బాసమల్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహా ప్రతిస్థాపన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పైడిపల్లి గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి విగ్రహా ప్రతిస్థాపన మహోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆలయంలో నూతన విగ్రహా ప్రతిస్థాపన కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజ రయ్యారు.వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య శ్రీ మల్లికార్జున స్వామి విగ్రహా ప్రతిష్ట కోసం పూజలో విప్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ విప్ అడ్లూరిని ఆలయ నిర్వాహకులు, యాదవ సేవ సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలందర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి రమేష్, పైడిపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గాలి హరీష్ యాదవ్, సంగ శ్రీనివాస్ యాద వ్, నక్క సత్తయ్య యాదవ్, పార్వతలు యాదవ్, ఎల్లంల రాయలింగు యాదవ్,మాజీ సర్పంచ్ గంగుల నగేష్, గంగుల అశోక్, గంగుల రవి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. మల్లికార్జున స్వామి విగ్రహా ప్రతిస్థాపన కార్యక్రమంలో భాగంగా ఆదివారం జెఎం అర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీరెడ్డి మహేందర్ రెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# గల్ఫ్ లో మృతి చెందిన ఆకునూరి నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని నాచుపల్లి గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు ఆకునూరి నర్సయ్య ఇటీవల మస్కట్ దేశంలో చనిపోయారు.దీంతో విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం పరామర్శించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని గల్ఫ్ ఎన్నారై పథకం కింద 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందేలా చేస్తామని ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన చిర్ర పౌల్ కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్,సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగ రావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గాజుల అజయ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ



అధ్యక్షులు తాళ్ళపెల్లి అంజయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బర్ల లింగయ్య, కొండగట్టు మాజీ డైరెక్టర్ గాజుల శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు అంబటి తిరుమలేశ్, అంతడ్పుల జలంధర్, చిర్ర చింటూ, చిర్ర నవీన్,కోలకాని తిరుపతి, సిరిసిల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మంటపంలో వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిత్యం బిజీ బిజీ ఉండే మహిళలు ఆట పాటలతో సరదాగా గడిపారు. పోటీలలో గెలుపొందిన మహిళలకి, బాలికలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ మండలి అధ్యక్షులు సాగర్ రావు, ప్రధాన కార్యదర్శి దన్నపునేని వేణుగోపాల్ రావు, కార్యవర్గ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు సరళ,హరి ప్రియ, శ్రీలత సుమారు 250 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ అనుమానస్పద మృతి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల మున్సిపల్ పరిధిలోని టి ఆర్ నగర్‌కు చెందిన షేక్ రఫీ అనే ఆటో డ్రైవర్ అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. నిన్న సాయంత్రం ఇంట్లో నుండి వెళ్లిన రఫీ ఆదివారం తెల్లవారుజామున టి ఆర్ నగర్‌లోని మీ సేవ కేంద్రం సమీపంలో మృతదేహాన్ని గుర్తించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేపట్టారు. అయితే గుర్తు తెలియని ద్విచక్ర వాహనం డీ కొట్టడం వల్లనే రఫీ మృతి చెంది ఉండవచ్చని అనుమానాలు వ్యక్తం అవు తున్నాయి.

# నిత్యావసర సరుకుల పంపిణీ

**సూర్య మల్లాపూర్**





మండల కేంద్రానికి చెందిన మనాల అశోక్ గత మూడు నెలల క్రితం దుబాయ్‌లో జరిగిన రోడ్ ప్రమాదంలో మరణించాడు. మృతుడికి ముగ్గురు కూతుళ్లు కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలుసుకొన్న అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మల్లాపూర్ ఎస్ఐ కె. రాజు చేతుల మీదుగా బాధిత కుటుంబానికి ఆదివారం నిత్యావసర సరుకులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ స్థాపకులు పుల్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. స్థానికంగా నిరుపేదల సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వారికి నిత్యావసర సరు కులు పంపిణీ చేస్తామని అన్నారు. పేద కుటుంబానికి సాయం చేయడం పట్ల శ్రీనివాస్‌ను ఎస్ఐ అభినందించారు.

# ఘనంగా ప్రారంభమైన శ్రీ మల్లికార్జున స్వామి కేతమ్మల జాతర మహోత్సవం

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం కట్కాపూర్ బీర్పూర్ మండలం రంగసాగర్ మధ్యల గల శ్రీ మల్లికార్జున స్వామి గొల్ల కేతమ్మ జాతర ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఆది వారం రోజున స్వామివారి లగ్గ పట్నాలు చేసి, మహిళలచే ఘనంగా బోనాలు పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఉత్ససవాలలో భాగంగా నాగవెల్లి పట్నం,అగ్గి గుండాలు ఉంటుందని యాదవ సంఘ సభ్యులు తెలి పారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు,ప్రజలు పాల్గొన్నారు.





# సింగరేణి సంస్థలో ప్రమాద బీమా రూ.కోటి

## - భీమాతో పాటు మరిన్ని సౌకర్యాలు - నాలుగు జాతీయ బ్యాంకులతో ఒప్పందం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రమాద బీమా (ఇన్సూరెన్స్) రూ. ఒక కోటి వచ్చేలా యజమాన్యం బ్యాంకులతో ఒప్పందాలు చేసుకుంది. సీ అండ్ ఎండీ నునావత్ బలరాం నాయక్ ప్రత్యేక చొరవతో జాతీయ బ్యాంకులైన యూనియన్ బ్యాంక్, ఎస్.బి.ఐ బ్యాంక్, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకులతో ప్రమాద బీమా ఒప్పందం చేసుకున్నారు. వివిధ బ్యాంకులలో ఇన్సూరెన్స్ సౌకర్యం ఈ విధంగా ఉంది. ఎస్.బి.ఐ బ్యాంకులో ప్రమాద బీమా రూ.కోటి, రూపీ డెబిట్ కార్డు వాడితే అదనంగా రూ.2 నుంచి రూ.10 లక్షల ఇన్సూరెన్స్, శాశ్వతంగా వైకల్యంకు రూ. కోటి, తాత్కాలిక అంగవైకల్యంకు రూ. కోటి లోపు, ఎయిర్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్‌కు రూ కోటి, వయసు 61 సంవత్సరాల వరకు ఈ సౌకర్యం కల్పిస్తారు, గ్రూప్ టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ లేదు. యూనియన్ బ్యాంకులో ప్రమాద బీమా రూ.కోటి, రూపే డెబిట్ కార్డు వాడితే అదనంగా రూ.2 నుంచి రూ.15 లక్షల ఇన్సూరెన్స్, శాశ్వతంగా వైకల్యంకు రూ. కోటి, తాత్కాలిక అంగవైకల్యంకు రూ. కోటి లోపు, ఎయిర్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్‌కు రూ.కోటి, పెన్షన్ అకౌంట్‌ను కలుపుకొని వయసు 70 సంవత్సరాల వరకు ఈ సౌకర్యం కల్పిస్తారు, గ్రూప్ టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ లేదు. కెనరా బ్యాంకులో ప్రమాద బీమా రూ.కోటి, రూపే డెబిట్ కార్డు వాడితే అదనంగా రూ.6 నుండి రూ.14 లక్షల ఇన్సూరెన్స్, శాశ్వతంగా వైకల్యంకు రూ.50 లక్షలు, తాత్కాలిక అంగవైకల్యంకు రూ.50 లక్షల లోపు, ఎయిర్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ కు రూ.కోటి, వయసు 61 సంవత్సరాల వరకు, గ్రూప్ టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ రూ.6 లక్షల వరకు చెల్లిస్తారు. బ్యాంకు ఆఫ్ బరోడా బ్యాంకులో ప్రమాద బీమా రూ.కోటి (ఆఫ్ డ్యూటీ), ఆన్ డ్యూటీలో మృతి చెందితే రూ.1.25 కోట్లు, రూపే డెబిట్ కార్డు వాడితే అదనంగా రూ.2 లక్షల ఇన్సూరెన్స్, శాశ్వతంగా వైకల్యంకు రూ.కోటి, తాత్కాలిక అంగవైకల్యంకు రూ.75 లక్షల వరకు, ఎయిర్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్‌కు ఆఫ్ డ్యూటీలో అయితే రూ.2 కోట్లు, ఆన్ డ్యూటీలో అయితే రూ.2.25 కోట్లు, పెన్షన్ అకౌంట్‌ను కలుపుకొని వయసు 70 సంవత్స రాల వరకు ఈ సౌకర్యం కల్పిస్తారు, గ్రూప్ టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ రూ.15 లక్షల వరకు చెల్లిస్తారు. ఉద్యోగులకు ఏ బ్యాంక్ లో ఖాతా ఉంటే ఆ బ్యాంకులోనే ఇన్సూరెన్స్ సౌకర్యం వర్తిస్తుంది. ఈ ప్రమాద బీమాపై ఉద్యోగులం దరికీ అవగాహన కల్పించాలని సిఅండ్ఎండి నూనావత్ బలరాం నాయక్, డైరెక్టర్ లు ఎల్.వి.సూర్యనారాయణ (ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు (పి అండ్ పి), డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఏం) సూచించారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీపాదరావు

**- మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ ఉమ్మడి రాష్ట్ర మాజీ శాసనసభాధిపతి దుద్దిళ్ల శ్రీపాదరావుని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ కాంగ్రెస్ నాయకులు గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. ఆదివారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ శాసనసభాధిపతి దుద్దిళ్ల శ్రీపాదరావు 88 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జయంతి సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో ఉందా తనానికి శ్రీపాదరావు నిలువుద్దమన్నారు. ఉమ్మడి రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా పనిచేసే ఆ పదవికే వన్నె తీసుకొచ్చిన గొప్ప నాయకుడు అన్నారు. అన్ని వర్గాల ప్రజల నాయకునిగా అజాతశత్రువుగా శ్రీపాదరావు ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన జీవితం రాజకీయ భావితరాలకు ఆదర్శం అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు తన తండ్రి శ్రీపాదరావు బాటలో నడుస్తూ ప్రజల కోసం ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతూ రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.బడుగు,బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేశారని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. శ్రీపాదరావు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సదయ్య, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు సొన్నాయి టెంకం శివరామకృష్ణ నాయకులు సబ్బని రాజమల్లు, ఎండి మునీర్,దేవేందర్ రావు, ఓరుగంటి కొమురయ్య, మెడి అశోక్, కూస సతీష్, రవీందర్, గోవర్ధన్, కృష్ణ,రాజేశం, శ్యామ్, సాగర్, నరేష్, రాజశేఖర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన శ్రీపాదరావు

**- జిఎంలు నరేంద్ర(ఆర్జీ-3), బండి (ఆర్జీ-2)**

**సూర్య, సెంటినరీ కాలనీ**



అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాద రావు కృషి చేసారని జిఎంలు నరేంద్ర సుధాకరరావు(ఆర్జీ-3), బండి వెంకటయ్య (ఆర్జీ-2)లు అన్నారు. ఆర్జీ-3, ఆర్జీ-2 డివిజన్‌ల జీఎం కార్యాలయాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలను నిర్వహించారు. శ్రీపాదరావు చిత్రపటాలకు జిఎంలు నరేంద్ర సుధాకరరావు(ఆర్జీ-3), బండి వెంకటయ్య(ఆర్జీ-2)లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆర్జీ-3 డివిజన్ లో జరిగిన కార్యక్రమంలో ప్రాతినిధ్య సంఘం నాయకులు కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం ప్రతినిధి జి.శ్రీనివాస్, అధికారులు కె.ఐలయ్య, షబ్బీరిద్దీన్, సునీల్ ప్రసాద్, రాజేంద్ర ప్రసాద్, మతీన్ హుస్సేన్, బి.మురళి, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. ఆర్జీ-2 డివిజన్ లో జరిగిన కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎం వంశీధర్, జీఎం కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా విజేతలకు జ్ఞాపికల ప్రధానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట ప్రభుత్వ పాఠశాలలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసన సభాపతి దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని ఆయన జీవిత చరిత్రపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన పాగాల తిరుమల, ఇల్లందుల రామ్, చరణ్, కొక్కుల రంజిత్‌లకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఆదివారం జ్ఞాపికలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కల్వల శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి శివ, ముత్తే చంద్రమౌళి, మాతంగి కుమార్, పిడుగు గట్టయ్య, ఇల్లందుల సంజీవ్ గౌడ్, అనవేన రాయమల్లు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు కుంట శోభ, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు పెద్దపల్లి ఉపాధ్యాయుడు కిషోర్

**సూర్య - పెద్దపల్లి రూరల్**



ఫిబ్రవరి 23న హైదరాబాద్‌లోని జింకనా మైదానంలో రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ 200 మీటర్‌ల పరుగు పందెం లో పెద్దపల్లి జిల్లాకు చెందిన హిందీ ఉపాధ్యాయులు ఎం. కిషోర్ కాంస్య పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 28న ధర్మశాలలో జరిగే జాతీయ స్థాయి పోటిల్లో పాల్గొననున్నట్లు కోచ్ మహేందర్ రెడ్డి పేర్కొంటూ అభినందించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ వృత్తి రీత్యా కరీంనగర్‌లో ఉంటున్న స్వంత జిల్లా పెద్దపల్లి అని, పోటిల్లో సైతం పెద్దపల్లి జిల్లా తరపున పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. జాతీయ స్థాయి పోటిల్లో బంగారు పతకం సాధిస్తానని ధీమా వ్యక్తం చేసారు. దింతో పాటు పాఠశాల విద్యార్థులకు డ్యాన్స్, పెన్సిల్ ఆర్ట్స్, స్పోర్ట్స్‌లలో సమయం ఉన్నపుడు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

## బోనమెత్తిన నల్ల


**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామ యశ్వడపల్లి మున్నూరు కాపు వారు పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర నాయకులు నల్ల ఫౌండేషన్ చైర్మన్ నల్ల మనోహర్ రెడ్డి పాల్గొని బోనమెత్తి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ నాయకులు, ఫౌండేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన సాయిబాబా వార్షికోత్సవ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయంలో 18వ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఆదివారం రోజున రక్షాబంధనం, అంకురార్పణం, అగ్ని ప్రతిష్ట కార్యక్రమం జరిగాయి. సోమవారం కలశస్థాపనం, స్థాపిత దేవతహావనము, చందనోత్సవం, 04వ తేదీన నగర సంకీర్తన, త్రయోదశ కలశస్థాపనము, దేవతల పూజ, నిత్యహవనము, పూర్ణాహుతి, మధ్యాహ్నం హారతి, తీర్థప్రసాదం, మహా ప్రసాదం, వితరణ, పల్లకి సేవ, భజన, పవళింపు సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ చైర్మన్ వనం రాంచందర్ రావు, వర్కింగ్ చైర్మన్ గంట వెంకటరమణారెడ్డిలు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా దుద్దిళ్ల శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలో మాజీ శాసనసభాపతి దుద్దిళ్ల శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని రామయ్య పల్లి స్టేజ్ వద్ద గల దుద్దిల్ల శ్రీపాద రావు విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రామయ్యపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు, అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్లకు ప్రయోజన ఉత్తర్వుల సమాచారం

**సూర్య జగిత్యాల టౌన్**

పెన్షనర్ల ప్రయోజనాల కోసం ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల వివరాలను పెన్షనర్ల సందేహాలు నివృత్తి కి తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు. రూల్ 50(12)(బి)(I) & జీ.ఓ.ఎమ్మెస్.నెంబర్.335 ప్రకారం రిటైరైన ప్రభుత్వ ఉద్యోగి చట్టప్రకారం పెళ్ళి చేసుకుంటే ఆ మహిళ కూడా ఫ్యామిలీ పెన్షన్ కు అర్హూరాలే రూల్ 50(10)(బి)(సి) & జీ.ఓ.ఎమ్మెస్.నెంబర్.245 ప్రకారం ఒకవ్యక్తి రెండు ఫ్యామిలీ పెన్షన్లు పొందు సందర్భంలో రెండిటి మొత్తం రూ.27,830కు పరిమితం చేయబడును. లిరూల్ 50(12)(b)బి) నోట్ 2(III) & జీ.ఓ.ఎమ్మెస్.నెంబర్.236 ప్రకారం రిటర్మెంట్ తదుపరి కలిగిన సంతానం కూడా ఫ్యామిలీ పెన్షన్ కు అర్హత కలిగి ఉంటారు.



సర్క్యులర్ మెమో.నెంబర్ 4027/బి/26/పెన్షన్ - I/87 ఫైనాన్స్ ప్రకారం మొదటి భార్య బ్రతికి ఉండగా ప్రభుత్వ అనుమతి లేకుండా మరో పెళ్ళి చేసుకుంటే, రెండవ భార్య కుటుంబ పెన్షనుకు అర్హూరాలు కాదు. జీ.ఓ.ఎమ్మెస్.నెంబర్ 20 ప్రకారం విడాకులు పొందినప్పటికీ,విడిగా ఉంటున్నప్పటికీ భార్య, పిల్లలు కుటుంబ పెన్షన్ లో వాటకు అర్హులే. ప్రభుత్వోద్యోగుల కుటుంబ పెన్షన్ నిబంధనలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 2019 నవంబర్ 25న తెచ్చిన జీవో 152 ని ఇటీవల హైకోర్టు రద్దు చేసింది. ఈ జీవోను రాజ్యాంగ విరుద్ధంగా తేల్చింది. చట్టం ద్వారా తెచ్చిన నిబంధనలను కార్య నిర్వాహక ఉత్తర్వులు భర్తీ చేయజాలవని హైకోర్టు స్పష్టం చేసింది. 1980లో ఏపీ రివైజ్డ్ పెన్షన్ రూల్స్ చట్టబద్ధమై నవని, ఇందులో వితంతు, విడాకులు తీసుకున్న కుమార్తెలు పెన్షన్ పొందే విషయంలో ఎలాంటి షరతులు విధించ లేదని తెలిపింది. ఈ నిబంధనలను కార్య నిర్వా హక ఉత్తర్వుల ద్వారా మార్చ డానికి వీల్లేదని పేర్కొంది. పదవీ విరమణ తరు వాత ప్రభుత్వ ఉద్యోగి మరణిస్తే ఆ ఉద్యోగి విత ంతు కుమార్తె, విడాకులు తీసుకున్న కుమార్తె కుటుంబ పెన్షన్ పొందేందుకు అనర్హులుగా చేయడం సరికాదంది. వారు కూడా కుటుంబ పెన్షన్ పొందేందుకు అర్హులని తేల్చి చెప్పింది.పెన్షన్ పొందడం జీవనోపాధి హక్కుతో పాటు జీవించే హక్కులో భాగమని సుప్రీంకోర్టు పలు సందర్భాల్లో చెప్పిందని హైకోర్టు గుర్తు చేసిందని హరి ఆశోక్ కుమార్ పెన్షనర్ల సమాచారం కోసం తెలిపారు.

# దేశ భద్రత కోసం సమతా సైనికులు ముందుండాలి

## - కాయితి శంకర్ డి ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షుడు

**సూర్య జగిత్యాల**

సమాజహితం, దేశ భద్రత కోసం సమతా సైనిక్ ధళ్ సైనికులు ముందుండాలని సమతా సైనిక్ ధళ్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్ పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం సమతా సైనిక్ ధళ్ శిక్షణ తరగతుల కరపత్రం జిల్లా కమిటీ సభ్యులు, మాల మహానాడు నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కాయితి శంకర్ మాట్లాడుతూ జాతి,మత, కుల బేధాలు లేకుండా సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల ప్రజలను అన్నగారిన ప్రజల హక్కులకోసం వారిని చైతన్యం పరిచేసేందుకు, రాజ్యాంగ



పరిరక్షణ కోసం సమతా సైనిక్ ధళ్ దేశవ్యాప్తంగా అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక సంస్థ అని అన్నారు. యువకులు మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కల్పిస్తూ వారిలో దేశభక్తిని పెంపొదిస్తూ భావిభారత పౌరులుగా తయారు చేయడమే తమ లక్ష్యమన్నారు. ఈ నెల 8,9 తేదీలలో కోరుట్ల పట్టణంలోని రారాజు ఫంక్షన్ హాలులో జరిగే శిక్షణ శిబిరంలో యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు రాష్ట్ర నాయకులు మద్దెల నారాయణ హాజరై సమతా సైనిక దళ్ ఉద్దేశాలు సేవలను వివరిస్తూ రాష్ట్రం లో మాలలకు జరుగుతున్న అన్యాయాల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ ధళ్ ప్రధాన కార్యదర్శి మెట్టు దాస్, మాల మహా నాడు జిల్లా అధ్యక్షుడు మ్యాదరి శ్రీహరి,డిఎస్ ఎస్ నాయకులు తక్కల దేవయ్య, మద్దెల ఆనంద్, శేఖర్, పల్లె రవి, బాసమల్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిస్థాపన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పైడిపల్లి గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిస్థాపన మహోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆలయంలో నూతన విగ్రహ ప్రతిస్థాపన కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజ రయ్యారు.వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య శ్రీ మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ట కోసం పూజలో విప్ పాల్గోని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిచారు. అనంతరం ప్రభుత్వ విప్ అడ్లూరిని ఆలయ నిర్వాహకులు, యాదవ సేవ సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలందర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి రమేష్, పైడిపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గాలి హరీష్ యాదవ్, సంగ శ్రీనివాస్ యాద వ్, నక్క సత్తయ్య యాదవ్, పార్వతలు యాదవ్, ఎల్లంల రాయలింగు యాదవ్,మాజీ సర్పంచ్ గంగుల నగేష్, గంగుల అశోక్, గంగుల రవి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గోన్నారు. మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిస్థాపన కార్యక్రమంలో భాగంగా ఆదివారం జెఎం అర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీరెడ్డి మహేందర్ రెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## గల్ఫ్ లో మృతి చెందిన ఆకునూరి నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని నాచుపల్లి గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు ఆకునూరి నర్సయ్య ఇటీవల మస్కట్ దేశంలో చనిపోయారు.దీంతో విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం పరామర్శించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని గల్ఫ్ ఎన్నారై పథకం కింద 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందేలా చేస్తామని ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన చిర్ర పౌల్ కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్,సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగ రావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గాజుల అజయ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ



అధ్యక్షులు తాళ్ళపెల్లి అంజయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బర్ల లింగయ్య, కొండగట్టు మాజీ డైరెక్టర్ గాజుల శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు అంబటి తిరుమలేశ్, అంతడ్పుల జలంధర్, చిర్ర చింటూ, చిర్ర నవీన్,కోలకాని తిరుపతి, సిరిసిల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మంటపంలో వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిత్యం బిజీ బిజీ ఉండే మహిళలు ఆట పాటలతో సరదాగా గడిపారు. పోటీలలో గెలుపొందిన మహిళలకి, బాలికలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ మండలి అధ్యక్షులు సాగర్ రావు, ప్రధాన కార్యదర్శి దన్నపునేని వేణుగోపాల్ రావు, కార్యవర్గ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు సరళ,హరిప్రియ, శ్రీలత సుమారు 250 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ అనుమానస్పద మృతి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల మున్సిపల్ పరిధిలోని టి ఆర్ నగర్‌కు చెందిన షేక్ రఫీ అనే ఆటో డ్రైవర్ అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. నిన్న సాయంత్రం ఇంట్లో నుండి వెళ్లిన రఫీ ఆదివారం తెల్లవారుజామున టి ఆర్ నగర్‌లోని మీ సేవ కేంద్రం సమీపంలో మృతదేహాన్ని గుర్తించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేపట్టారు. అయితే గుర్తు తెలియని ద్విచక్ర వాహనం డీ కొట్టడం వల్లనే రఫీ మృతి చెంది ఉండవచ్చుని అనుమానాలు వ్యక్తం అవు తున్నాయి.

## నిత్యావసర సరుకుల పంపిణీ

**సూర్య మల్లాపూర్**



మండల కేంద్రానికి చెందిన మనాల అశోక్ గత మూడు నెలల క్రితం దుబాయ్‌లో జరిగిన రోడ్ ప్రమాదంలో మరణించాడు. మృతుడికి ముగ్గురు కూతుళ్లు కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలుసుకొన్న అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మల్లాపూర్ ఎస్ఐ కె. రాజు చేతుల మీదుగా బాధిత కుటుంబానికి ఆదివారం నిత్యావసర సరుకులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ స్థాపకులు పుల్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. స్థానికంగా నిరుపేదల సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వారికి నిత్యావసర సరు కులు పంపిణీ చేస్తామని అన్నారు. పేద కుటుంబానికి సాయం చేయడం పట్ల శ్రీనివాస్‌ను ఎస్ఐ అభినందించారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీ మల్లికార్జున స్వామి కేతమ్మల జాతర మహోత్సవం

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం కట్కాపూర్ బీర్పూర్ మండలం రంగసాగర్ మధ్యల గల శ్రీ మల్లికార్జున స్వామి గొల్ల కేతమ్మ జాతర ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఆది వారం రోజున స్వామివారి లగ్గ పట్నాలు చేసి, మహిళలచే ఘనంగా బోనాలు పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఉత్సవాలలో భాగంగా నాగవెల్లి పట్నం,అగ్గి గుండాలు ఉంటుందని యాదవ సంఘ సభ్యులు తెలి పారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు,ప్రజలు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెనెక్స్

# మధురానుభవాలతో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పాఠశాల విద్య మధురానుభూతులను మిగులుస్తాయని మరియు చాలా కీలకంగా వ్యవహరిస్తున్నాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. రేకుర్తిలోని స్వాగత్ ఫంక్షన్హాల్ అల్ఫోర్స్ వావిలాలపల్లి 10వ తరగతి విద్యార్థుల FUN 'n' FROLIC పేరుతో నిర్వహించిన వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు చదువుల తల్లి సరస్వతిమాత విగ్రహానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి మార్గదర్శకాలను చక్కగా పాటించాలని, సూచించారు లక్ష్యాలు సాధించే విధంగా శ్రమించాలని వారు చెప్పారు. తరగతి గదుల్లో బోధించిన విషయాలు విద్యార్థుల జీవితాలపై చాలా ప్రభావం చూపుతుందని, వారి ఉపాధి అవకాశాలను మెరుగు



పరుస్తాయని చెప్పారు. 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులను సాధించి విద్యార్థి జీవితంలో పొందేటువంటి మొట్టమొదటి పట్టాను చాలా ప్రశంసనీయంగా చేసుకోవాలని సూచించారు. ఎంతో మంది మహానుభావులు వారి ఉపాధ్యాయుల మార్గాలను పాటించి, అవలంభించిన విధానాలను చాలా బాగా అములుపర్చి ఉత్తమంగా ఉండాలని చెప్పారు. విద్యార్థులకు పాఠశాలలో చదువుకున్న రోజులు చాలా మధుర జ్ఞాపకాలను మిగిలుస్తాయని వారు చెప్పారు. ప్రత్యేకంగా విద్యార్థులకు లక్ష్యాలను సాధించే విదానాలను సమగ్రంగా సముచితంగా తెలియపర్చాలని చెప్పారు. ఉపాధ్యాయ వృత్తి చాలా సవాళ్ళతో కూడుకున్నదని, అంతటి సవాళ్ళను సులభంగా ఎదురుకునేటట్టు సందేశాలను ఇస్తున్నామని ప్రత్యేకంగా విద్యార్థులకు వినోదాత్మక కార్యక్రమాలను నిర్వహిస్తూ వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తూ పారితోషికాలను అందజేస్తున్నామని వారు చెప్పారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు ఉత్తమంగా విద్యను అందించినందుకు మరియు ఎప్పటికప్పుడు మార్గదర్శకం చేసిన విద్యాసంస్థల అధినేత డా.నరేందర్ రెడ్డిని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడంతో పాటు జ్ఞాపికలను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రైతు బంధు బంద్ చేసి రైతు(కు) భరోసా ఇయ్యరాయే

**సూర్య, వీణవంక**

రైతులకు గత ప్రభుత్వం ఇచ్చిన రైతు బంధును బంద్ చేసి... ప్రభుత్వం రైతు(కు) భరోసా ఇవ్వడం లేదని వీణవంక మండలం బొంతుపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ చదువు జితేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 2018 నుండి పంట వేసే సమయంలో క్రమం తప్పకుండ రైతు బంధు నిధులు రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని కానీ, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఖరీఫ్ కాలానికి వేయాలసిన పంట సాయం వేయలేదని ఆరోపించారు. రైతు బంధు బంద్ చేసి, ఎన్నికల ముందు రెండు పంటలకు ఎకరానికి 15 వేలు ఇస్తామని చెప్పి ఎన్నికల తరువాత ఎకరానికి మూడు వేలు తక్కువ చేసి,12,000 చేసి రైతు భరోసాగా పేరు మార్చుతూ 26 జనవరి 2025 నుండి అమలు చేస్తామని జనవరి మొదటి వారం లో ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం అందరికి తెలిసిందే. జనవరి 26న ఎంతో అట్టహాసంగా ప్రారంభించి, మరుసటి రోజు ప్రతి మండలంలో ఎంపిక చేసిన ఒక గ్రామంలో రైతు భరోసా నిధులు జమ చేసి, ఆ తర్వాత రైతు భరోసా నత్త నడకన నడుస్తుందని అన్నారు. మూడు ఎకరాల



వరకు రైతు భరోసా జమ చేశామని ప్రభుత్వం చెబుతున్నా, ఇంకా చాలా మంది రైతులకు డబ్బులు జమ కాలేదని అన్నారు. రైతు భరోసా జమ అయిన వారి పేర్లతో గ్రామాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయని, అయితే 2024 – 2025 ఖరీఫ్ సీజన్ లో జమ కానీ రైతులతో పాటు, జనవరి 26 నుండి ఇప్పటి వరకు రైతు భరోసా జమ కానీ రైతుల పేర్లతో సైతం ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తూ వారికి ఎప్పుడు రైతు భరోసా జమ చేస్తారో కూడా ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని జితేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు సీనియర్ క్రీడాకారుల ఎంపిక

**సూర్య, హుజురాబాద్**



ఈనెల 16 నుండి 18 వరకు హుజురాబాద్‌లో జరగబోయే రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్ లో పాల్గొనే సీనియర్ క్రీడాకారులను ఆదివారం హాకీ క్లబ్ ఆధ్వర్యంలో ఎంపిక జరిగింది. హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా నుండి 40 మంది క్రీడాకారులు ఎంపిక కోసం రాగ వారిలో 18 మందిని జిల్లా టీం కోసం జిల్లా హాకీ క్లబ్ కార్యదర్శి సర్దార్ సురేందేర్ సింగ్ ఆధ్వర్యంలో ఎంపిక జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా హాకీ క్లబ్ ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, హుజురాబాద్ క్లబ్ శాశ్వత అధ్యక్షులు తోట రాజేంద్ర ప్రసాద్, హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కార్యదర్శి గజిశెట్టి ఉమా మహేశ్వర్, ఉపాధ్యక్షులు భూసారపు శంకర్, సీనియర్ హాకీ క్రీడాకారులు గుద్దేలుగుల సమ్మయ్య, పిఈటి సాధుల శ్యాం, బొడిగే తిరు పతి, కోచ్ తిరునహరి శ్రీనివాస్, వినయ్, విక్రమ్, రాజేష్ పాల్గొన్నారు.

## 6 నుండి ఎస్.ఎస్.సి ప్రీ ఫైనల్ పరీక్షలు

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 6వ తేది నుండి 15వ తేది వరకు ఎస్.ఎస్.సి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని హుజురాబాద్ ఎంఈఓ భూపతి శ్రీనివాస్ తెలిపారు. 6వ తేది గురువారం తెలుగు, 7వ తేది శుక్రవారం హిందీ, 10వ తేది సోమవారం ఆంగ్లము, 11వ తేది మంగళవారం గణిత శాస్త్రము, 12వ తేది బుధవారం భౌతిక శాస్త్రము, 13వ తేది గురువారం జీవశాస్త్రము, 15వ తేది శనివారం సాంఘిక శాస్త్రము పరీక్షలు జరుగునని ఆయన తెలిపారు. పరీక్షలు మధ్యాహ్నం 12.15 నుండి 3.15 నిమిషముల వరకు జరుగునని, పరీక్ష పత్రాలను ఎమ్మార్సీ భవనం నుండి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తీసుకుని వెళ్లాలని ఆయన కోరారు.

## బకాయిలు చెల్లించి అభివృద్ధికి తోడ్పడండి

**- కమిషనర్ సమ్మయ్య**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని ప్రజలు మున్సిపాలిటీకి బకాయి పడ్డ ఆస్తి పన్ను వెంటనే చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ మున్సిపాలిటీ రాష్ట్రంలోని 126 మున్సిపాలిటీల్లో ఆస్తిపన్ను వసూలులో హుజురాబాద్ మున్సిపల్ ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. ఇప్పటి వరకు 2.30 కోట్ల రూపాయల ఆస్తి పన్ను వసూలు చేయడం జరిగిందని, మరొక పది శాతం ఆస్తి పన్ను వసూలైతే రాష్ట్రంలోనే మన మున్సిపాలిటీ ప్రథమ స్థానం పొందుతుందని అన్నారు. 100 శాతం ఆస్తి పన్ను వసూలు చేసిన మున్సిపాలిటికి ప్రభుత్వం 15వ ఫైనాన్స్ కింద సుమారు రెండు కోట్ల రూపాయలు అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తుందని, వాటి సహాయంతో హుజురాబాద్ మున్సిపల్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుకోవచ్చని ఆయన తెలిపారు. మున్సిపల్ ఉద్యోగులు ఆస్తి పన్ను 100 శాతం వసూలు కోసం శ్రమ పడుతున్నారని, ప్రజలు కూడా సహకరించి తోడ్పడాలని ఆయన కోరారు.

## బిజిగిరి షరీఫ్ దర్గాలో ప్రత్యేక పూజలు

**సూర్య, వీణవంక**



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని వీణవంక మండలంలోని రెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అడిగొప్పుల సంపత్ ఆధ్వర్యంలో బిజిగిరి షరీఫ్ దర్గాను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఉయ్యాల నాగరాజు, ఉయ్యాల రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల సమస్యలు పరిష్కరించాలి

**- బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్**

**సూర్య, కొత్తపల్లి**

తెలంగాణ రాష్ట్రంలో బీసీల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించి బీసీలకు న్యాయం చేయాలని కోరారు. ఆయన వెంట బీసీ రాజ్యాధికార సమితి నాయకులు ఉన్నారు.

## ఈనెల 5న రాములోరి హుండీ లెక్కింపు

**సూర్య, ఇల్లందకుంట**

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన హుండీలను దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో, భక్తుల సమక్షంలో ఈ నెల 5న ఉదయం 10 గంటలకు లెక్కించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి కందుల సుధాకర్ ప్రకటన ద్వారా తెలియజేశారు. హుండీ లెక్కింపు నందు ఆసక్తిగల భక్తులు ఆరోజు ఉదయం 10 గంటల లోపు డ్రెస్ కోడ్ (లుంగీ, బనియన్)తో హాజరు కాగలరని కోరుతున్నారు.

## శ్రీ పాదరావుకు కాంగ్రెస్ నేతల నివాళి

**సూర్య, జమ్మికుంట**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు 88వ జయంతిని పురస్కరించుకొని జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో దుద్దిళ్ల శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మలుగూరి సదయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని శివాలయంలో అన్నదానం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడెం సారంగపాణి, మదన్ రావు, మాజీ ఐ ఎన్ టి యు సి నాయకులు లింగంపల్లి లింగారావు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాతకాల రమేష్, దొడ్డ నవీన్, పంజాల అజయ్ గౌడ్, రాజు రమేష్, సుధాకర్, అనిల్, కమలాకర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బేతిగల్‌లో మారమ్మ బోనాలు

**- జాతరను తలపించిన బేతిగల్ గ్రామం**

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో ఆదివారం ప్రారంభమైన మారమ్మ తల్లి బోనాలు అంగరంగ వైభవంగా జరగగా, గ్రామ ప్రజల సమక్షంలో ఆడబిడ్డల మంగళహారతి ఆశీర్వాదం తీసుకొని మారమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో భూలక్ష్మి-మహాలక్ష్మి, బొడ్రాయి, పోచమ్మ ప్రతిష్టాన పండగ 3వ తేదిన సోమవారం నుంచి ప్రారంభం అవుతుంది. కాగా ఆదివారం రోజున గ్రామంలో మారమ్మ బోనాలు గ్రామ ప్రజలు డప్పు చప్పుళ్లతో మారమ్మ ఆలయానికి వెళ్లి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## విజ్ఞాన్‌లో ఆకట్టుకున్న వీడ్కోలు సమావేశం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాలలో ఆదివారం పదవ తరగతి పిల్లల వీడ్కోలు సమావేశం సమావేశం ఆహుతులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ జీవితంలో కష్టపడి చదివినప్పుడే ఉన్నత స్థాయికి చేరుకుంటామని, చాలా మంది తల్లి దండ్రులు తమ పిల్లలని ఉన్నత స్థాయిలో చూడాలని, చాలా కష్టపడి చదివిపిస్తున్నారని అన్నారు. వాళ్ళ కష్టానికి మీ మార్కులతో బదులు ఇవ్వాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ యాదవ్ మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా చదివిస్తూ వారిలో పరీక్షలంటే భయం అన్నది లేకుండా చేస్తున్నామని అన్నారు. క్రమ శిక్షణతో ఉన్న పిల్లలు మంచి భవిష్యత్తు కలిగి ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా పిల్లలు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ దాసరి తిరుపతి యాదవ్, ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేసీఆర్ అంటే కాళేశ్వరం- కాంగ్రెస్ అంటే శనీశ్వరం

- సిరిసిల్ల పర్యటనలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఇది కాలం తెచ్చిన కరువు కాదు,కాంగ్రెస్ తెచ్చిన కరువు
- 48 గంటల్లో నీళ్లు విడుదల చేయకపోతే మంత్రి ఛాంబర్ ముందు ధర్నా
- మేడిగడ్డ ప్రమాదం కుట్రపూరితం
- కేసీఆర్ మీద కోపంతో మేడిగడ్డ రిపేర్ చేయకుండా రైతులను గోస పెడుతున్నారు
- కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎర్రటి ఎండల్లో కూడా చెరువులు మత్తడి దుంకినయి



**సూర్య రాజన్న సిరిసిల్ల.**

కేసీఆర్ అంటే కాళేశ్వరం, కాంగ్రెస్ అంటే శనీశ్వరం అని అన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. మేడిగడ్డలో జరిగిన కుట్రపూరిత ప్రమాదాన్ని సాకుగా చూపించి కేసీఆర్‌పై ఉన్న కోపం, ద్వేషంతో రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండిపోయేలా రేవంత్ సర్కార్ చేస్తోందని ఆరోపించారు. ఆదివారం కేటీఆర్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించారు. అసైన్డ్ భూములు కొన్నారని అధికారుల ఫిర్యాదు మేరకు ఇటీవల జైలుకు వెళ్లిన జిల్లెల్ల రైతు రాజిరెడ్డి తోపాటు, కేటీఆర్ ఫోటో ఉందని అధికారులు టీ స్టాల్ తొలగించిన సిరిసిల్ల కు చెందిన శ్రీనివాస్ లను పరామర్శించి ధైర్యం చెప్పారు. తాను అన్ని విధాలా అండగా ఉంటానని కేటీఆర్ భరోసానిచ్చారు. అనంతరం ఎల్లారెడ్డిపేట మండలం దేవుని గుట్ట తండాలో రైతులను కలిసి వారి బాధలు విన్నారు. సాగునీరు లేక తాము పడుతున్న ఇబ్బందులను కేటీఆర్‌కు రైతులు వివరించారు. ఎండిన పంట పొలాలను కేటీఆర్ కు చూపించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ సిరిసిల్ల, తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లో సాగునీరు లేక వ్యవసాయం సంక్షోభంలో పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరువు అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్ గారు కాళేశ్వరం నుంచి నీళ్లు తీసుకొచ్చి మల్కపేట రిజర్వాయర్‌లో పోస్తే, దేవునిగుట్ట తండాలో రైతులు సాగు చేసేవారన్నారు. మేడిగడ్డ పర్రెను రిపేర్ చేసి నీళ్లు ఇవ్వొచ్చని, కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఎర్రటి ఎండల్లో కూడా అప్పర్ మానేరు, మిడ్ మానేరు ద్వారా వాగులు, చెరువులు నింపి రైతులను కాపాడామన్నారు. ప్రస్తుతం సిరిసిల్ల జిల్లాలో వందల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయన్న ఆయన, రైతుల బాధను చూస్తూ ఊరుకోమని,48 గంటల్లో నీళ్లు విడుదల చేయకపోతే, మంత్రి ఛాంబర్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.

కేసీఆర్‌పై కోపం ఉంటే రాజకీయంగా తలపడాలే గాని రైతులను గోస పెట్టొద్దన్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటికే 450 మంది రైతులను పొట్టన పెట్టుకున్నాడని,కాంగ్రెస్ రైతు డిక్లరేషన్‌లో ఒక్క మాటను కూడా నిలబెట్టుకోలేదని ఆరోపించారు. రైతు బంధును ఇవ్వడం లేదన్న కేటీఆర్, ఈ ప్రభుత్వానికి కరెంటు ఇచ్చే తెలివి లేదు, నీళ్లు ఇచ్చే తెలివి లేదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక నీళ్లు పాతాళంలోకి, నిధులు ఢిల్లీకి, నియామకాలు గాల్లో కలిసిపోయాయని విమర్శించారు. ప్రస్తుతం మిడ్ మానేరులో 16 టీఎంసీల నీళ్లు ఉన్నాయని, ఒక్క టీఎంసీ నీటిని మల్కపేట రిజర్వాయర్‌కు విడుదల చేస్తే ఈ ప్రాంతంలోని రైతులు వ్యవసాయం చేయడానికి సరిపోతుందని సూచించారు. తాగునీటికి 3 టీఎంసీలు చాలని, ఇంకా 13 టీఎంసీలు మిడ్ మానేరులో మిగులుతాయ కాబట్టి తాగునీటికి ఎలాంటి ఇబ్బందీ లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

రైతులు గుండె ధైర్యంతో వ్యవసాయాన్ని కొనసాగించాలన్న కేటీఆర్, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని రైతులను కాపాడాలన్నారు. సాగునీళ్లు విడుదల చేయకపోతే, అన్నదాతలతో కలిసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంతకుముందు కేటీఆర్ నీటిపారుదల శాఖ అధికారులతో పాటు రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి సైతం ఫోన్ చేసి మలకపేట రిజర్వాయర్ కు నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.





# విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

- ఆదివారం ఆసుపత్రిలో అకస్మిక తనిఖీ.
- ప్రజలకు అత్యుత్తమ వైద్యం అందించడం వైద్యుల కర్తవ్యం
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- రోగులతో మాట్లాడి వైద్య సేవల తీరును ఆరా తీసిన జిల్లా కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ఆదివారం మిట్ట మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ, జనరల్, ప్రసూతి, ఆర్థో, పిడియాట్రిక్, సర్జికల్ వార్డులను, ఇతర అన్ని విభాగాలను కలెక్టర్ కలియతిరిగి రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రోస్టర్ లో ఎంత మంది వైద్యులు విధులు నిర్వహిస్తున్నారు? ఆసుపత్రిలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని వైద్యులు, సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతీ వార్డులో ప్రస్తుతం ఎంత మంది పేషెంట్లు ఉన్నారు? వారికి ఏ విధంగా వైద్య సేవలు అందిస్తున్నారు? వారి ఆరోగ్య పరిస్థితి ఏమిటి అనే వివరాలను క్షుణ్ణంగా కలెక్టర్ ఆరా తీశారు. ప్రభుత్వ ఆసుపత్రుల మీద నమ్మకంతో రోగులు అనారోగ్యంతో సుదూర ప్రాంతాల నుండి ఆసుపత్రికి వస్తారని, వారికి అన్ని రకాలుగా భరోసా కల్పించి, మెరుగైన, అత్యుత్తమైన వైద్యం అందించడం ఆసుపత్రిలోని వైద్యులు, సిబ్బంది కర్తవ్యమని గుర్తు చేశారు. లివర్ సమస్యతో బాధపడుతున్న ఒక రోగి పరిస్థితి వైద్యం అందించినా కూడా మెరుగుపడలేదని కుటుంబసభ్యులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన కలెక్టర్ ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైతే హైదరాబాద్ పంపించి మెరుగైన వైద్యం అందించేలా చూడాలన్నారు. ఆసుపత్రిలో



వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని, ప్రతి నిత్యం పర్యవేక్షణ చేయాలని ఆసుపత్రి పర్యవేక్షకులు లక్ష్మీనారాయణ ను కలెక్టర్ ఫోన్ ద్వారా ఆదేశించారు.రోగుల బంధువులు, అటెండర్లతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి ఇక్కడ అందిస్తున్న వైద్యం బాగుందా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు.తనిఖీలో కలెక్టర్ తో పాటు వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

# శ్రీపాదరావు సేవలు మరువలేనివి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- మాజీ స్పీకర్ కు ఘనంగా నివాళి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీ పాదరావు సేవలు మరువలేనివని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీస్ ఆద్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు చిత్రపటానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, వివిధ శాఖల జిల్లా అధికారులు పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పీకర్గా స్వర్గీయ శ్రీపాదరావు అనేక ప్రజాహిత నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఆనాటి ప్రభుత్వంతో కలిసి ఎన్నో పథకాలకు రూపకల్పన చేశారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి రాందాస్ తదితరులు పాల్గొన్నారు.



# వృధాగా పబ్లిక్ టాయిలెట్లు

- పట్టించుకోని అధికారులు

**సూర్య, హుజురాబాద్**

ప్రజల సౌకర్యార్థం నిర్మిస్తామని చెప్పి లక్షలాది రూపాయల మున్సిపల్ నిధులతో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్లు ఆలనా పాలనా లేక వృధాగా ఉంటున్నాయి. హుజురాబాద్ పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వారి అవసరాలు తీర్చేందుకు గత రెండు సంవత్సరాల క్రితం మున్సిపాలిటి నిధులతో పబ్లిక్ టాయిలెట్లు నిర్మించారు. బస్టాండ్ లో ఒకటి, ఎంపిడివో ఆఫీస్ ముందు ఒకటి, గ్రంథాలయం ముందు ఒకటి లక్షలాది రూపాయల వ్యయంతో ఏర్పాటు చేశారు. ఆరంభ శూరత్వం అన్నట్లుగా పబ్లిక్ టాయిలెట్లను ఏర్పాటు చేశారు తప్ప వాటి నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో అవి మూతపడ్డాయి. కొన్ని నెలలుగా అలంకారప్రాయంగా మారిపోయాయి. ప్రజల అవసరాల నిమిత్తం మున్సిపల్ నిధుల నుండి ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్లు ఎందుకు పనికి రాకుండా పోయాయి. లైబ్రరీ ముందు ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్లు ఆలనా పాలనా లేక పాడైతుందని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రజలకు అందుబాటులో పబ్లిక్ టాయిలెట్లను ఉంచేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సారీ రాజన్న

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్లపల్లి మండలం జిల్లెళ్లకు చెందిన రైతుపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో జైలుకు వెళ్లి వచ్చిన అబ్బాడి రాజిరెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి కేటీఆర్.మీరు లేకుంటే నేను ఎన్నో రోజులు జైలు జీవితం గడిపే వాడిని.జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపిన రైతు.గరీబొల్లమీద చిల్లర రాజకీయాలు ఈ ప్రభుత్వం కుట్రకు చేస్తుంది.నావల్ల మీరు జైలకు వెళ్ళినావు రైతుకు క్షమాపణ చెప్పిన కేటీఆర్.పేరుకు రెడ్డి వే కానీ గరిబోల్ల మీద దౌర్జన్యం చేస్తున్నది మీకు నేను ఉన్న.కేసుల గురించి ఎం భయపడవద్దు అన్ని నేను చూసుకుంటాను.అంటూ రాజిరెడ్డి కుటుంబాన్ని ఓదార్చిన మాజీ మంత్రి కేటీఆర్. కేటీఆర్ వెంట కొండూరి రవీందర్ రావ్,సెస్ చైర్మన్ చిక్కాల రామారావు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడూరి ప్రవీణ్ కుమార్,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట . మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు రాజన్న, మాజీ సర్పంచులు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

